నవభూమి
జిల్లా అనుబంధం
09 అక్టోబర్,2024 బుధవారం పేజిలు:9
www.epaper.navabhoomi.in






# ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం,కలెక్టరేట్, అక్టోబర్ 08:** తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా జరుపుకొనే బతుకమ్మ ప్రకృతిని పూజించే గొప్ప పండుగ అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఏడవ రోజు మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లో కలెక్టరేట్ లోని వివిధ శాఖల మహిళా అధికారులు, ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు.

ఈ బతుకమ్మ వేడుకలలో కలెక్టరేట్లోని వివిధ శాఖలలో ఉన్న మహిళలంతా కలిసికట్టుగా పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో.... అంటూ ఆట పాటలతో సందడి చేసిన మహిళలు, ఉద్యోగులతో కలిసి జిల్లా కలెక్టర్ కలిసి ఆడి వారిని ఉత్తేజపరిచారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించుకుంటున్న బతుకమ్మ పండుగలో తొమ్మిది రోజులు రకరకాలుగా గౌరమ్మను కొలుచుకొంటూ, కలిసి కట్టుగా అందరూ ఒకేచోట చేరి ఆడుతూ, పాడుతూ బతుకమ్మను పూజించుకొంటారని అన్నారు.

అదే విధంగా జిల్లా అటవీ శాఖ అధికారి కార్యాలయంలో జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రం సింగ్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించగా, అటవీ శాఖ ఉద్యోగులు, సిబ్బంది అందరూ ఇందులో పాల్గొని గౌరమ్మను కొలిచి ఆట, పాటలతో సందడి చేసారు.





# కొత్తగూడెం కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ

## పాల్గొన్న మంత్రి పొంగులేటి

**కొత్తగూడెం అక్టోబర్ 8 నవభూమి ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ ఎంప్లాయిస్ జెఏసి ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ సంబరాల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సంబరాలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రత్యేకం అన్నారు. తీరొక్క పువ్వులతో బతుకమ్మలను పేర్చి ఆడపడుచులంతా ఆటలాడుతూ, పాటలు పాడుతూ ఆహ్లాదంగా కనిపించారు. కుల మతాలకు ఆతీతంగా, చిన్న పెద్ద తారతమ్యం లేకుండా, ఒకే చోట చేరి, బతుకమ్మలను ఒకే చోట గుండ్రంగా అమర్చి, పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ ఐకమత్యాన్ని చాటారు. కలెక్టరేట్ లో జరిగిన బతుకమ్మ సంబరాల్లో ఎంపీ రఘురామరెడ్డి, మువ్వా విజయ్ బాబు, డి ఆర్ డి ఏ పీడీ, అదనపు కలెక్టర్ వేణుగోపాల, వేల్పుల విజేత, నాగ సీతారాములు తదితరులు పాల్గొన్నారు



## మాజీ సర్పంచ్ ఎర్రమల వెంకటేశ్వర రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**తల్లాడ ,నవ భూమి, అక్టోబర్9:** తల్లాడ మండలం ముదునూరు రంగాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తిరుమల వెంకటేశ్వర రెడ్డి చనిపోవడం చాలా బాధాకరమని మంచి ఆప్తను కోల్పోయానని బాధపడుతూ, ఆ కుటుంబానికి ఎల్లవేళలా తన సహాయ సహకారాలు అందిస్తానని వారి సభ్యుల్ని ఓదార్చి, ఆ కుటుంబానికి భరోసా కల్పిస్తానని రాష్ట్ర రెవిన్యూ శాఖ అండ్ గృహ నిర్మాణ శాఖామాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు ఎర్రి నరసరావు ,నర్సిరెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయ శంకుస్థాపనకు పూర్తి ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్

**ఖమ్మం నవభూమి బ్యూరో, అక్టోబర్ 8:** ఈనెల 11న సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయాల శంఖుస్థాపన కు యుద్ధప్రాతిపదన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయ స్థలాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. అక్కడి పరిసర ప్రాంతంలో కలెక్టర్ తిరిగి, సభా వేదిక, శంకుస్థాపన ప్రదేశం, కావాలసిన వసతులు, రోడ్డు మార్గం, భూమి చదును పనుల ఏర్పాట్లపై అధికారులకు సూచనలతో అదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, శంకుస్థాపనకు ముందే రెవెన్యూ అధికారులు భూమ పూర్తి సర్వే చేపట్టి సరిహద్దు చుట్టు కంచె ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు సమన్వయంతో భాధ్యతలు పంచుకోవాలని సూచించారు. ఈ నెల 11న డిప్యూటీ సీఎం చేతుల మీదుగ జరిగే శంఖుస్థాపన కార్యక్రమానికి ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. చుట్టుప్రక్కల గ్రామాల నుండి పాఠశాలల విద్యార్థుల సమీకరణ చేయాలని, విద్యార్థులు యూనిఫామ్ లో హాజరయ్యేలా చూడాలని అన్నారు. చుట్టుప్రక్కల గ్రామాల్లో పాఠశాలకు సంబంధించి వివరాలతో చక్కటి ఫ్లెక్సీ తయారుచేసి ప్రదర్శించాలన్నారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలకు సంబంధించి సదుపాయాలు, ఉపాధ్యాయులు, మెరుగైన విద్య, సౌకర్యాల గురించి విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, బోనకల్ మండల తహసీల్దార్ పూర్ణచందర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# ప్రభుత్వ లక్ష్యాల మేరకు ప్రజలకు సేవలు అందించాలి

- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు
- భారీ వర్షాలు, వరదల సందర్భంగా మెరుగైన సేవలు అందించిన
- విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందిని అభినందించిన ఉపముఖ్యమంత్రి
- రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి పటిష్ట ప్రణాళిక.. ఉపముఖ్యమంత్రి






**ఖమ్మం, నవభూమి బ్యూరో,అక్టోబర్ 8:** విద్యుత్ శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన సేవలనందిదంచాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల విద్యుత్ అధికారులతో విద్యుత్ శాఖ పనితీరుపై, విద్యుత్ శాఖ సిఎండి వరుణ్ రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాబోయే కాలానికి అనుగుణంగా విద్యుత్ వినియోగం ఎంత ఉన్న అందించేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. గరిష్ట డిమాండ్ ఉన్న విద్యుత్ సరఫరా అందించామని ఆయన అన్నారు. ఇటీవల కురిసిన అతి భారీ వర్షాలు, వరదల సమయంలో అర్ధరాత్రి సైతం లెక్క చేయకుండా నీళ్లల్లో పనిచేసిన ప్రతి ఒక్క విద్యుత్ ఉద్యోగిని ఆభినందించారు. ఆపత్కాల సేవలు వేల కట్టలేవని ఆయన అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని, సమస్యలకు స్పందించి, త్వరితగతిన పరిష్కరించాలని ఉపముఖ్యమంత్రి అన్నారు. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఉందని, ప్రభుత్వ దృష్టికి సమస్యలు ఉంటే తీసుకురావాలని అన్నారు. రాబోయే భవిషత్తు ను దృష్టిలో పెట్టుకొని 2029-2030 వరకు గ్రీన్ ఎనర్జీ 20,000 మెగా వాట్ల ఉత్పత్తి చేయడానికి ప్రణాళిక లను సిద్ధం చేస్తున్నామని ఉపముఖ్యమంత్రి తెలిపారు. రోజు రోజుకు విద్యుత్ వినియోగం పెరుగుతున్న దృష్ట్యా విద్యుత్ వ్యవస్థను మరింత పటిష్ట పరచడానికి కావాల్సిన బడ్జెటును పెట్టుకొని ముందుకు పోతున్నామన్నారు. ట్రాన్స్ఫార్మర్ల పై లోడ్ భారం పడకుండా కావాల్సిన ట్రాన్స్ఫార్మలను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. గృహ జ్యోతి కి సంబంధించి 200 యూనిట్ ల లోపు వారికి ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ఉమ్మడి ఖమ్మం సర్కిల్ పరిధిలో ఇప్పటి వరకు 26 లక్షల వినియోగదారులకు లబ్ది చేకూరిందని తెలిపారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నామని రైతులకు పంటతో పాటు పవర్ తో ఆదాయం వచ్చేలా వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ ప్లాంట్ లు పెడుతున్నామని పైలట్ ప్రాజెక్ట్ కింద సోలార్ మోడల్ గ్రామంగా మధిర లోని సిరిపురం ను ఎంపిక చేయడం జరిగిందని, గ్రామంలోని ఇళ్లకు కూడా సోలార్ ప్యానల్స్ పెట్టి సోలరైజేషన్ గ్రామంగా తీర్చిద్దిద్దాలని అన్నారు. సోలార్ గ్రామాలుగా పైలట్ ప్రాజెక్ట్ క్రింద మధిర సిరిపురంతో పాటు, కొడంగల్, అచ్చంపేటల్లో కూడా సౌర విద్యుదీకరణ చేస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు పోవడానికి తలసరి ఆదాయం పెరగాలని అందుకు నాణ్యమైన కరెంట్ అందించడంలో కీలకమైన పాత్ర విద్యుత్ శాఖదని అన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడానికి పోలం బాట కార్యక్రమం చేపడుతున్నారని, వంగిన పోల్ లు , వదులుగా, వ్రేలాడుతూ ఉన్న లైన్ లు ఉండకూదని , అన్నింటిని సరిచేయాలని సూచించారు. కరెంట్ పట్ల అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రాణం చాలా విలువైనదని ఉపముఖ్యమంత్రి అన్నారు. ట్రాన్స్ఫార్మర్ల షెడ్ లను తనిఖీ చేయాలనీ, మరల ట్రాన్స్ఫార్మర్ల ఫైల్యూర్లు ఉండకూడదని ఉపముఖ్యమంత్రి అన్నారు. లైన్ మెన్ లకు ప్రజలతో నేరుగా సంబంధాలు ఉంటాయని, వారి ప్రవర్తన బాగుండాలని అప్పుడే ప్రజలతో సత్ సంబంధాలు మెరుగు పడుతాయని, వారిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని ఆయన తెలిపారు. సాంకేతిక పరంగా ఎప్పటికప్పుడు వ్యవస్థలో మార్పులు వస్తున్నాయని అందుకు అనుగుణంగా, శిక్షణ అందిపుచ్చుకుని ముందుకు పోవాలని అన్నారు. విద్యుత్ శాఖకు ప్రత్యేకంగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి వారికి ఆధునిక సాంకేతిక తర్ఫీదు అందించాలని , ఇందుకు శిక్షణ కళాశాల ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నట్లు, శిక్షణ తోనే మరింత అభివృద్ధిలోకి వెళతామని చెప్పారు. విద్యుత్ శాఖలో పదోన్నతులు కల్పించామని, ఖాళీలను పూర్తి చేయడానికి త్వరలో నియామక ప్రకటన వెల్లడిస్తామని తెలిపారు. లిఫ్ట్ ఇరిగేషన్ కు విద్యుత్ చాలా అవసరం కనుక నిరంతరం వాటిపై పర్యవేక్షణ ఉండాలని, ఆ శాఖతో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. ఎటువంటి విద్యుత్ ఫిర్యాదులకైనా 1912 కి ఫోన్ చేయాలనీ ప్రజలను కోరారు. విద్యుత్ శాఖ ఉద్యోగస్తుల పిల్లల గురించి ఒక ఫథకాన్ని ప్రవేశ పెట్టనున్నట్లు ఉపముఖ్యమంత్రి అన్నారు. సమీక్ష లో ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ, ఇటివల కురిసిన భారీ వర్షాలకు విద్యుత్ శాఖకు రూ. 30 కోట్ల నష్టం వాటిల్లిందని , అర్ధరాత్రి సైతం లెక్క చేయకుండా నీళ్ళల్లో యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేశామని తెలిపారు. ట్రాన్స్ఫార్మర్ల ఫెయిల్యూర్లు చాలా వరకు తగ్గించామని ఆయన అన్నారు. తండాలలో విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సిఎండి అన్నారు. ఓవర్ లోడ్ ఉన్న చోట 43% సామర్ధ్యాన్ని పెంచామాని తెలిపారు. కొత్త సబ్ స్టేషన్ లను నిర్మిస్తున్నామని అన్నారు. ప్రత్యమ్నాయ సరఫరా అందించడానికి 33/11 కెవి ఇంటెర్లింకింగ్ లైన్ లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రతి సోమవారం విద్యుత్ ప్రజా వాణి ఏర్పాటు చేశామని తెలిపారు. బ్రేక్ డౌన్ లు నెలకొన్నప్పుడు వెంటనే పున్నరుద్దరించడానికి రియల్ టైం డాటా అక్విజిషన్ ద్వారా సమాచారం వెంటనే సంబంధిత అధికారికి వెళ్తుందని, వెంటనే పున్నరుద్ధరణ చర్యలు చేపడతారని అన్నారు. సమీక్ష లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదల్లో ఆత్యంత ధైర్య సాహసాలతో విద్యుత్ సరఫరా అందించిన విద్యుత్ సిబ్బందిని అభినందించారు. విద్యుత్ వినియోగం అనుగుణంగా ట్రాన్స్ఫార్మల సామర్ధ్యాన్ని పెంచాలని సూచించారు. పంట పొలాల్లో వంగి పోయి ఉన్న విద్యుత్ స్థంబాలను మార్చాలని అన్నారు. ఎప్పుడు ఫోన్ చేసిన క్రింది స్థాయి సిబ్బంది స్పందించాలని ఈ సందర్భాంగా కలెక్టర్ సూచించారు. లైన్ మెన్ ల పని తీరు పై దృష్టి సారించాలని ఆయన తెలిపారు. అనంతరం సిఎండి, భారీ వర్షాలకు ఆర్ధరాతి సైతం లెక్కచేయకుండా మెరుగైన సేవలు అందించిన అధికారులకు మెమెంటో, ప్రశంసా పత్రాలను అందచేశారు. ఈ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ, మాలోతు రాందాస్ నాయక్, ఇంఛార్జ్ డైరెక్టర్(హెచ్ ఆర్ డి) బి. ఆశోక్ కుమార్, ఇంఛార్జ్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) టి. సదర్ లాల్, ఇంఛార్జ్ డైరెక్టర్ (ఫైనాన్స్) వి. తిరుపతి రెడ్డి, ఇంఛార్జ్ డైరెక్టర్ ఆపరేషన్ టి. మధుసూదన్, సీజియంలు కె రాజుచౌహాన్, కె. కిషన్, కె.ఎన్. గుట్ట, బికం సింగ్, సర్కిళ్ల ఎస్ఈ లు, తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ పథకానికి గిరిజన విద్యార్థులు దరఖాస్తు చేయాలి: పీఓ



**కొత్తగూడెం (భద్రాచలం) అక్టోబర్ 8 నవభూమి ప్రతినిధి:** 2024-25 విద్యా సంవత్సరం కు గాను బెస్ట్ అవైలబుల్ పథకం ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మాత్రమే చెందిన అర్హులైన 6, 7, 8, 9వ తరగతి గిరిజన విద్యార్థినీ, విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులకు విద్యార్థుల యొక్క కులం, నివాసం, ధ్రువీకరణ, తల్లిదండ్రుల ఆదాయం (మీ సేవ ద్వారా జారీ అయిన) ధ్రువీకరణ పత్రములు జతపరిచి ఈనెల 20వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు ఉపసంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ, ఐటిడిఏ భద్రాచలం కార్యాలయం నందు సమర్పించాలని ఆయన అన్నారు. మొత్తం 38 ఖాళీ అయిన సీట్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని, 6వ తరగతిలో- 21, 7వ తరగతిలో 7, 8వ తరగతిలో 8, 9వ తరగతిలో 2 సీట్లు ఖాళీగా ఉన్నవని అన్నారు. ఇట్టి ప్రవేశములకు ఎంపిక లాటరీ పద్ధతిలో ఈనెల 22వ తేదీ నాడు ప్రాజెక్టు అధికారి, ఐటీడీఏ భద్రాచలం కార్యాలయం నందు ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన తెలుపుతూ మరిన్ని వివరములకు ఉపసంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ, ఐటీడీఏ భద్రాచలం కార్యాలయం నందు కార్యాలయం పని వేళలు నందు సంప్రదించాలని ఆయన అన్నారు.

## పిఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్‌గా బజ్జూరి



**పెనుబల్లి, నవభూమి, అక్టోబర్ 8:** తెలంగాణ రాష్ట్ర పి ఆర్ టీ యూ అసోసియేషన్ అధ్యక్షులుగా సత్తుపల్లి నియోజకవర్గంకు చెందిన బజ్జూరి వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు. ప్రస్తుతం బజ్జూరి వెంకటేశ్వరావు దమ్మపేట మండలం ముష్టి బండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. బజ్జూరి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్నికవ్వడం పట్ల పలువురు ఉపాధ్యాయులు హర్షం వెలిబుచ్చారు.

## నవ మహిళ సాధికార కేంద్రంలో యోగ్యత పత్రాల ప్రధానం



**కొత్తగూడెం అక్టోబర్ 8 నవభూమి ప్రతినిధి:**నవ లిమిటెడ్ (పాల్వంచ) కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాలలో భాగంగా ఏర్పాటు చేసిన మహిళా సాధికార కేంద్రంలో మంగళవారం టైలరింగ్,



బ్యూటీషియన్, టాలీ, డిటిపి కోర్సులో శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు యోగ్యత పత్రాల ప్రధాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐవొరి



యన్ డెలిగేషన్, ఆ దేశ ప్రధాని స్పెష ల్ అడ్వైసర్ అక అలెగ్జాండ్రే,జన రల్ మేనేజర్ సి ఈ పి ఐ సి ఐ సొలంజ్ మరీఫ్ ఏమిచియా, జనరల్ మేనేజర్ (ఎస్ ఓ డి ఈ ఎం ఐ,) కొనే మౌస్సా సెయడౌ, పెట్రోలియం, ఇంధన,




గనుల సాంకేతిక సలహాదారు కౌలిబా లీ బ్రహిమ, డైరెక్టర్ ఇంచార్జి ఇన్ఫ్రాస్ట్ర క్చర్ జనరల్ డైరెక్షన్ అఫ్ ఇండస్ట్రీ .అంజామన ఇప్స్ అతిథులుగా పాల్గొ న్నారు. ట్యాలీ కోర్స్ లో శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థి కుమారి ఎస్.కె నాగుల్ బి మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా కంప్యూటర్, అకౌంటింగ్ లలో వివిధ అంశాలను నేర్చుకోవడం జరిగిందని దీని ద్వారా తనకి డిగ్రీ కళాశాలలో అకౌంటెంట్గా ఉద్యోగం లభించింది అని తెలిపారు. అకా యావో అలెగ్జాండ్రే మాట్లాడుతూ నవ లిమిటెడ్ చేస్తున్న మహిళా సాధికార శిక్షణ కార్యక్రమాల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని వీటిని అందరూ ఉపయోగించుకొని ఆర్థికంగా స్వతంత్రంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మిస్టర్ నిఖిల్ దేవినేని, బిజినెస్ డైరెక్టర్ మిస్టర్ సి.వి దుర్గాప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ అండ్ యూనిట్ తెలంగాణ ఆపరేషన్ రియర్ అడ్మిరల్ ఎల్.వి మ.శరత్ బాబు, జనరల్ మేనేజర్ సి ఎస్ ఆర్ ఎం.జి.ఎం ప్రసాద్ మరియు టి. అరుణ, అముదా, అరుణ, దివ్య, రాజేశ్వరరావు, రాజేష్, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### అమ్మవారికి నంబూరి ప్రత్యేక పూజలు..



**పెనుబల్లి, నవభూమి, అక్టోబర్ 8:** మండల పరిధిలోని వి ఎం బంజర్ సాయిబాబా ఆలయంలో దసరా నవరాత్రులు సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారిని మంగళవారం సత్తుపల్లి నియోజకవర్గ బి జె పి ఇంచార్జి రామలింగేశ్వరరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా సాయిబాబాకు అమ్మవారికి పూజలు చేసి అమ్మవారికి 3 పట్టు వస్త్రాలు సమర్పించినారు. ఈ కార్యక్రమం లో ఆలయ పూజారి సాయి మణికంత, చైర్మన్ జన్నారెడ్డి విజయ నరసింహారెడ్డి, ఉమారాణి, తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

# లేళ్ల వెంకటరెడ్డిని అభినందించిన యూత్ ఐకాన్ దొండపాటి

## ఉత్సాహంగా పాల్గొన్న యువకులు,బాణ సంచా కాల్చి సంబురాలు

**జూలురుపాడు,అక్టోబర్ 08 (నవ భూమి ప్రతినిధి)** ఇటీవల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గా ఎంపికైన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రధాన అనుచరుడు లేళ్ల వెంకట రెడ్డి కి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభినందనలు,శుభాకాంక్షల పరంపర కొనసాగుతోంది.మంగళ వారం రాత్రి కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ ఐకాన్ దొండ పాటి శ్రీనివాస రావు (వాసు)హైదరాబాద్ నుంచి విచ్చేసి నవోదయ కాంప్లెక్స్ లో జరిగిన కార్య క్రమంలో లేళ్ల ను ఘనంగా పూల మాలలు వేసి శాలువా తో సన్మానించారు.భారీ ఎత్తున హాజరైన యువకులు బాణా సంచ కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ గ్రామీణ క్రీడ కబడ్డీ కి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేయాలని జిల్లా నుంచి మెరిక లాంటి క్రీడాకారులను వెలికితీసి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చేందుకు కృషి చేయాలని కోరారు.లేళ్ల సహకారం తో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.లేళ్ల వెంకట రెడ్డి మాట్లాడుతూ తన మీద వున్న గౌరవాభిమానాలతో అభినందించి సన్మానిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుద్దుకూరు





మధు,వేల్పుల నరసింహారావు,గుగులోత్ రాంబాబు ప్రియాంక,తోట శ్రీను,ఉబ్బపల్లి రవి,సంజీవ రావు,బోడ భాస్కర్, భీమా రావు,మిరియాల కిరణ్ కుమార్,నర్వినేని పుల్లారావు,మాడుగుల నాగరాజు,కల్లోజి దినేష్ బోడ బాబులాల్, సముద్రాల పవన్,ఇస్నపల్లి నాగరాజు,పాతర్లపాటి సతీష్,గోవర్ధన్ గుగులోతు నరసింహా,కొమ్మినేని నాగేశ్వర రావు తది తరులు పాల్గొన్నారు.

# అభ్యంతరకర పోస్టింగ్‌పై ఏసిపికి ఫిర్యాదు

**ఖమ్మం, నవభూమి బ్యూరో, అక్టోబర్ 8:** అభ్యంతరకర పోస్టింగ్ లు పెడుతూ మా యూనియన్ నేతలపై దుష్ప్రచారం చేస్తున్న గుద్దేటి రమేష్ అనే వ్యక్తిపై చట్టారీత్యా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ టియుడబ్ల్యూజె (ఐజయు) జిల్లా కమిటీ అధ్వర్యంలో మంగళవారం స్థానిక ఏసిపి రమణమూర్తికి ఫిర్యాదు చేశారు . 60 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన జర్నలిస్టు సంఘంగా ఉన్న టియుడబ్ల్యూజె (ఐజేయు) ప్రభుత్వ గుర్తింపు పొందిందని ఇటీవల స్వయం ప్రకటిత ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఉన్న గుద్దేటి రమేష్ మా యూనియన్ పైన, మా యూనియన్ నేతలపైనా, స్థంభాద్రి హౌజింగ్ సొసైటీ బాధ్యులపైనా సోషల్ మీడియా గ్రూపుల ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నేతలను దూషించడం మా కర్తవ్యాలను ప్రశ్నించడం వంటి అనైతిక చర్యలకు పాల్పడుతున్నారని తనకు సంబంధం లేని



అనవసర విషయాలపై జోక్యం చేసుకుంటూ తన పోస్టింగ్ లతో బెదిదింపులకు పాల్పడుతున్నారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. బడితెపూజ చేస్తాం దిష్టిబొమ్మను తగలబెడతాం, చావుడప్పును మ్రోగి స్తామంటూ హెచ్చరించడంతో పాటు మూరులు, దుష్టులు అంటూ వ్యక్తిగత నిందారోపణలకు పాల్పడ్డారని తిలిపారు. సహనం పాటించే కొద్ది మరింతగా రెచ్చిపోయి మా యూనియన్ అంతర్గత విషయాలను కూడా ప్రస్తావిస్తూ యూనియన్ను నష్టం చేయడంతో పాటు యూనియన్ నేతల ప్రతిష్టను దిగజార్చేవిధంగా వ్యవహరిస్తున్నారని వ్యక్తులను టార్గెట్ చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. పర్యాదును స్వీకరించిన ఏసిపి రమణమూర్తి తగు చర్యలు తీసుకుంటామని ఐజెయు నేతలకు హామీ నిచ్చారు. ఫిర్యాదు చేసిన వారిలో టి యు డబ్ల్యూ జె ఐ జె యు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు ఎ ఖదీర్, నగర అధ్యక్ష, కార్యదర్శులు మైసా పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి శివానంద, ప్రెస్ క్లబ్ కార్యదర్శి కూరాకుల గోపి, కోశాధికారి నామ పురుపోత్తం, నాయకులు జనార్ధనాచారి, వేణుగోపాల్, సాగర్, నాగేందర్రెడ్డి, కళ్యాణ్, కె. వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## కోటమైసమ్మ దేవాలయాన్ని సందర్శించిన దేవదాయశాఖ సహాయ కమిషనర్ ఎం.వీరస్వామి

**కారేపల్లి, నవభూమి, అక్టోబర్8 :** ఈనెల 12వ తేది నుండి ఐదురోజుల పాటు నిరంతరాయంగా సాగే ఉసిరికాయలపల్లి శ్రీకోటమైసమ్మ తల్లి జాతరలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా వసతులు కల్పించాలని దేవదాయశాఖ సహాయ కమీషనర్ ఎం.వీరస్వామి అధికారులను ఆదేశించారు. మంగళవారం కోటమైసమ్మ తల్లి ఆలయాన్ని సహాయ కమీషనర్ సందర్శించారు. జాతర జరిగే పరిసరాలను, వసతులను ఆయన పరిశీలించారు. భక్తులకు కల్పించాల్సిన వసతులు, దర్శన క్యూలైన్లు, వాహన పూజలు చేయు స్థలాన్ని పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆలయ అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం పర్సా కృష్ణారావు దమయంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన సత్రంను అసిస్టెంట్ కమీషనర్ వీరస్వామి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాబి రామారావు, డాక్టర్ పర్సా విజయలక్ష్మి, ఈవో కే.వేణుగోపాలాచార్యులు, ప్రధాన అర్చకులు కొత్తలంక కైలాసశర్మ, అలయ అధికారులు పగడాల మోహన్ కృష్ణ, పర్సా సాయి తదితరులు పాల్గొన్నారు.



# జామే మస్జిద్ అధ్యక్ష ఎన్నిక ఏకగ్రీవం కోసం ప్రయత్నం

■ సభ్యుల మధ్య వాగ్వావాదం

■ ఏడుగురి మధ్య పోటీ తీవ్రం

**సత్తుపల్లి, నవభూమి, అక్టోబర్ 8 :** జామే మసీదు అధ్యక్ష పదవి కోసం జరిగిన ఏకగ్రీవ ప్రయత్నాలు ఫలితాన్ని ఇవ్వ లేదు. మంగళవారం జరిగిన సమావేశంలోసత్తుపల్లి జామే మసీదు కమిటీ ఎన్నిక విషయంలో వాగ్వివాదం చోటుచేసుకుంది ఓ విలేకరి.. ఇద్దరు ఉపాధ్యాయులు కలిసి అధ్యక్ష పదవికి పోటీలో ఉన్న అభ్యర్థి పై దాడి చేశారని కొందరు వ్యక్తులు చేస్తున్న ప్రచారం లో నిజం లేదని జామే మసీదు ఈసీ సభ్యులు మీడియాకు తెలిపారు. పట్టణ పరిధిలో ఉన్న మజీదుల్లో పురాతనమైన, అతి పెద్ద మసీదు కావటంతో అధ్యక్ష పదవికి ఏడుగురు పోటీలో ఉన్నారు.

కాలపరిమితి ముగిసి చాలా కాలమైనప్పటికీ మసీదు కమిటీ కి నూతన కార్యవర్గం ఎన్నిక కోసం చేస్తున్న కసరత్తు ముందుకు సాగటం లేదు. ఈ క్రమంలో అధ్యక్ష పదవికి ఏకంగా ఏడుగురు సభ్యులు పోటీకి వచ్చారన్నారు. ఈ స్థాయిలో పోటీ ఇప్పటివరకు లేదని ముస్లిం మత పెద్దలు అంటున్నారు. పోటీ పడుతున్న అభ్యర్థులతో ఏకగ్రీవ ఎన్నిక కోసం మసీదు పెద్దలు సలహాదారులు ప్రయత్నాలు ప్రారంభించా రన్నారు. అభ్యర్థులు ఏకగ్రీవానికి సహకరించకపోవడం పట్ల ముస్లిం పెద్దలు విచారం వ్యక్తం చేస్తున్నారు.. ఎన్నికలకు వెళ్తామని వారు పట్టుబడుతున్నారని వివరించారు. అందుకు ఓటర్లను కూడా ప్రసన్నం చేసుకునే ప్రయత్నాలు మొదలుపెట్టారన్నారు. మసీదు కమిటీ ఎన్నికల పేరుతో కొందరు వ్యక్తులు రాజకీయ పార్టీల తరహాలో ఓటర్లను ప్రసన్నం చేసుకునే దుష్ట సంప్రదాయానికి తెర లేపారంటున్నారు. ఇది మంచి సంప్రదాయం కాదని,ఇస్లాం సిద్ధాంతాలకు వ్యతిరేకంగా వ్యవహరించరాదని మత పెద్దలు చెప్తున్నా కొందరు వినిపించుకోవడం లేదన్నారు.

కమిటీ ఏకగ్రీవ ఎన్నిక కోసం చర్చిస్తున్న క్రమంలో వాగ్వాదం జరిగిందన్నారు. ఒక సభ్యుడు ఆవేశంగా మాట్లాడుతున్న క్రమంలో పవిత్రమైన మజీద్ లో సామరస్యంగా మాట్లాడమని కొందరు సూచిస్తున్నా వారు వినిపించుకోలేదన్నారు. ఈ క్రమంలో కొందరు

వ్యక్తులు జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయడం జరిగిందన్నారు. పోలీస్ స్టేషన్ కు వెళ్లడం, మీడియాలో తప్పుడు ప్రచారాలకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇస్లాం సంప్రదాయాలపై గౌరవమున్న ప్రతి ఒక్కరూ తప్పుడు ప్రచారాలకు దూరంగా ఉండాలన్నారు. వివాదానికి ముగింపు పలికేందుకు ముస్లిం పెద్దలు రంగంలోకి దిగాలని, అందర్నీ సమన్వయపరిచి పోటీ పడే వారి కి నచ్చజెప్పి ఏకగ్రీవానికి ప్రయత్నించాలని ముస్లింలు కోరుకుంటున్నారు. ప్రస్తుతం ఉన్న ఈ సి సభ్యుల్లో ఎక్కువ మంది ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# రహదారి బాగు చేయించిన టోనీ



**కారేపల్లి,నవభూమి ,అక్టోబర్8:** బీసీ కాలనీలోని రహదారులు వర్షానికి బురదమయంగా మారి పిల్లలు, వృద్దులు నడకకు అవస్థలు పడుతున్నారు అని సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోనీ) కోరగా స్పందించిన టోనీ కాలనీ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకవచ్చారు. రహదారి మరమ్మత్తులు చేయించాలని టోనీని ఎమ్మెల్యేను అదేశించిందే తడువుగా సోమవారం రాత్రి ఆయన స్వంత ఖర్చుతో టిప్పర్లతో మట్టిరప్పించి దగ్గరుండి రహదారులను బాగుచేయించారు. భరత్‌నగర్, బీసీ కాలనీ వాసులు త్రాగునీటి సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలో త్రాగు నీటి సమస్యకు చెక్ పెట్టేందుకు పైప్ ల్కెన్ పనులను చేపట్టారు. ఆ పనులను వేగంగా నిర్వహిస్తున్నారు. కాలనీ సమస్యలను తెల్పిందే తడువుగా స్పందించిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాప్ లకు కాలనీవాసులు కృతజ్ఞతలుతెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు ఎండీ.హనీప్, ఆదెర్ల రాములు, ఎస్‌కె.షఫీ పాల్గొన్నారు.

# మట్కా నిర్వాహకుల పట్టివేత

**కొత్తగూడెం అక్టోబర్ 8 నవభూమి ప్రతినిధి :**కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మట్కా బుక్కర్లు నిర్వాహకులు పట్టివేత టాస్క్ ఫోర్స్ దాడిలో దొరికిన నిర్వాహకులు దినేష్ రెడ్డి, దుర్గాప్రసాద్ తదితరులు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ కు అప్పగింత. కేసు నమోదు. శాశ్వతం గా మట్కా బంద్ కాకపోవడంతో రోజు లక్షల్లో నష్టపోతున్న దినసరి కూలీలు, కార్మికులు. పేద ప్రజల రక్తం పిలుస్తూ, లక్షల్లో రోజువారీ బుకింగ్, పూర్తీ స్థాయిలో మట్కా మూసెయ్యాలాలని మహిళల డిమాండ్ చేశారు

# మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**కొత్తగూడెం అక్టోబర్ 8 నవభూమి ప్రతినిధి:** విద్యానగర్ కాలనిలోని రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఘనంగా బతుకమ్మ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎంపి రఘురాం రెడ్డి, తుంబూరు దయాకర్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ పాల్గొని గౌరీ దేవికి బతుకమ్మకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీ రఘురామిరెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ సంస్కృతిలో భాగమన్నారు. రాష్ట్రంలో అందరు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు మాట్లాడుతూ తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, పువ్వులను దైవంగా భావించి గొప్ప సంస్కృతి తెలంగాణకు మాత్రమే సాధ్యమని.

ఈ పండగ ద్వారా ప్రపంచానికి మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పే గొప్ప పండగ అని, భావితరాలకు మన ఆచార సాంప్రదాయాలు తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా ఆహుతులతో కలిసి మహిళలకు బహుమతులను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని, ఆళ్ళ మురళి, నాగేంద్ర త్రివేది, వూకంటి గోపాల్ రావు, సొసైటీ చైర్మన్ మండే వీరహనుమంత్ రావు, జేవిఎస్ చౌదరి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ చీకటి కార్తీక్, పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, మేరెడ్డి జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ఐటిడిఏలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

■ పిఓ సతీమణి మనీషా

**కొత్తగూడెం (భద్రాచలం) అక్టోబర్ 8 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర బతుకమ్మ పండుగ ఉత్సవాలలో భాగంగా భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో ని మహిళా ఉద్యోగులు మంగళవారం ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ సతీమణి మనీషా పాల్గొన్నారు.

ఐటిడిఏ కార్యాలయం ఆవరణలో మహిళా ఉద్యోగులు, ఐటీడీఏ నివాస గృహ సముదాయంలోని మహిళలు వివిధ రకాల పూలతో అలంకరించిన బతుకమ్మలను మహిళలతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ కార్యాలయం ఉద్యోగులు మరియు మహిళలు అందరూ పూలతో అందమైన బతుకమ్మలను ఏర్పాటు చేసి సాంప్రదాయ పద్ధతిలో వేడుకలను నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ బతుకమ్మ విశిష్టతను గుర్తుచేస్తూ ప్రకృతిని కాపాడుకుంటూ,ప్రకృతి యొక్క గొప్పతనాన్ని గుర్తించి గౌరవించుకోవడమే బతుకమ్మ పండుగ అంతర్యమని మనీషా అభిప్రాయపడ్డారు. మన జీవితం ప్రకృతితో ముడిపడి ఉంటుందని, ప్రకృతి బాగుంటే మానవాళి బాగుంటుందని, అందువలనే మనం ప్రకృతిని దైవంగా భావించి పుజిస్తామని అన్నారు. ప్రకృతిలో లభించే ఔషధ గుణం కలిగిన పూలతో వేడుక చేసుకోవడం యొక్క అంతర్యం అందరూ ఆరోగ్యంగా ఉండాలని భావించి ప్రకృతినే బతుకమ్మ గా భావించి పండుగ చేసుకుంటామని, అందువలనే బతుకమ్మను బ్రతుకు ఇచ్చు అమ్మ అని అంటారని ఆమె అన్నారు. నేటి గిరిజన యువతి యువకులు మన సంస్కృతి సాంప్రదాయాల అంతర్యాన్ని గుర్తించి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ప్రకృతిని మనం కాపాడుకుంటే ప్రకృతి మనల్ని కాపాడుతుందనే సత్యం గుర్తించాలని మన పెద్దలు ఇటువంటి పండుగలను మనకు అందించారని అన్నారు. ప్రకృతిని గౌరవించి , కాపాడుకునే బతుకమ్మ పండుగ మన తెలంగాణ రాష్ట్ర పండుగ కావడం మన అందరికి గర్వకారణమని అన్నారు. నూటికి నూరుశాతం వెనుకబడిన మారుమూల ఆదివాసి గిరిజనుల సంక్షేమం మరియు గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఏర్పాటు చేయబడిన గిరిజన అభివృద్ధి సంస్థలో పనిచేయుచున్న ఉద్యోగులు మహిళా ఉద్యోగుల సమక్షంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వారందరికీ కృత్జ్ఞతలు తెలియజేస్తూ.. అందరికి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి మణెమ్మ, ఐ టి డి ఏ మహిళా ఉద్యోగులు మాధవి నివాసగృహం మహిళలు, సుధారాణి, మణికుమారి, స్వాతి, చిన్నారి బాలికలు పాల్గొన్నారు.







# 322 మంది ఉపాధ్యాయుల ఎంపిక

**సూర్యాపేట–నవభూమి:** డీఎస్సీ–2024 ఫలితాలు ఇటీవల విడుదలయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 386 ఖాళీలకు గాను 1:3 నిష్పత్తి ప్రకారం 1158 మంది ధ్రువపత్రాలను తనిఖీ చేశారు.

ఈ నెల 2 నుంచి డీఈవో అశోక్ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాల ఆధ్వర్యంలో చేపట్టిన అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలనకు 871 మంది హాజరయ్యారు. గుర్తింపు లేని యూనివర్సిటీల నుంచి ధ్రువపత్రాలు తీసుకొచ్చిన 21 మంది అభ్యర్థులను తిరస్కరించారు. నాలుగు రోజుల పాటు చేపట్టిన ధ్రువపత్రాల పరిశీలనలో 95 శాతం స్థానికులకు అవకాశం కల్పించారు. ఓపెన్ కేటగిరిలో అయిదు శాతం స్థానికేతర అభ్యర్థులను మెరిట్ ఆధారంగా ఎంపిక చేశారు. మొత్తంగా 385 ఖాళీలకు గాను ఎస్‌జీటీ, స్కూల్ అసిస్టెంట్లు, భాషా పండితులు, పీఈటీ అభ్యర్థులు 322 మందిని ఎంపిక చేశారు.

ఎంపికైన అభ్యర్థులకు దసరా ముందే నియామక పత్రాలు అందించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం చకచకా ఏర్పాట్లు చేపట్టింది. జిల్లా వ్యాప్తంగా ఎంపికైన 322 మంది అభ్యర్థులకు బుధవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామకపత్రాలు అందించనున్నారు. అభ్యర్థులను రాజధానికి తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రాంతాల వారీగా ప్రత్యేకంగా బస్సుల సౌకర్యం కల్పించారు. అధికారులు అభ్యర్థులకు మంగళవారం సమాచారం చేరవేసే పనిలో నిమగ్నమయ్యారు. హుజూర్‌నగర్, కోదాడ, తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాల్లో అభ్యర్థులు ఎక్కడ ఉండాలి, వారి బస్సు ఎక్కడికి వస్తుంది, తదితర వివరాలు తెలియజేసి సిద్ధంగా ఉండాలని సమాచారం అందించారు.

దసరా సెలవుల తర్వాత పాఠశాలలు తెరచుకోనుండటంతో కొత్త ఉపాధ్యాయులు విధుల్లో చేరి పాఠాలు బోధించనున్నారు.

# వెంకటేశ్వరుని ఆలయంలో ఘనంగా నవరాత్రోత్సవ ములు...శ్రీ లలితా పరమేశ్వరి దేవిగా దుర్గాదేవి



**ఎర్రుపాలెం,నవభూమి, అక్టోబర్ 8 :** తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో దసరా పండుగను పురస్కరించుకొని జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రోత్సవములు నేడు మంగళవారం ఆరవ రోజుకు చేరాయి.ఉత్సవా లలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు ఉదయం 5 గంటల నుండి నిత్య పూజకార్యక్రమములు,11 గంటలకు మన్యసూక్త హోమములు నిర్వహించారు.దుర్గాదేవి అమ్మవారిని శ్రీ లలితా పరమేశ్వరి అలంకారం చేసి భక్తులకు దర్శనం కల్పించారు.స్వామివారి నిత్యా అన్నదాన సత్రంలో సుమారు 300 మంది భక్తులు స్వామివారి అన్న ప్రసాదములుస్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ మాట్లాడుతూ ఆలయంలో శ్రీ దేవి శరన్నవ రాత్రోత్సవ ములుఎంతో వైభవంగా జరుగుతున్నాయన్నారు నేడు బుధవారం మూలా నక్షత్రం సందర్భంగా సరస్వతి దేవి అలంకరణతో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారని ఉదయం 10 గంటల నుండి భక్తుల సామూహిక శ్రీ చండీ హోమం కార్యక్రమం ప్రారంభం అవుతుందని భక్తులు వేలాదిగా కార్య క్రమంలోపాల్గొనాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్ర మూర్తి,ఆలయ పర్యవేక్ష కులు కే విజయ కుమారి, సోమయ్య,కృష్ణ ప్రసాద్, అర్చకులు మురళీమోహన్ శర్మ,వెంకట రమణ,రాజీవ్ శర్మ,సుదర్శన్ శాస్త్రి,రఘు రామకృష్ణశాస్త్రి,చక్రధర్ వేద పండితులు విజయ కృష్ణ,అనంతశయన చార్యులు,వసంత శర్మ,సాయి అభిలాష్, సిబ్బంది,గ్రామస్తులు, పాల్గొన్నారు.

# జాతీయ ఆదివాసుల పాస్టర్స్ ఐక్యవేదిక కమిటీ

## ఆదివాసుల జాతీయ సేవకుల తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడుగా మెండి భాస్కర్

**బూర్గంపాడు అక్టోబర్ 8 నవభూమి:** బూర్గంపాడు మండల పరిధిలో రామాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ జాతీయ ఆదివాసి పెద్దల నాయకుల సమక్షంలో సుమారు 50 మంది సేవకుల మధ్య తెలంగాణ రాష్ట్ర కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో అందరు ఆదివాసీ సమస్య లు గురించి చర్చించి కమిటీ నెంబర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర కమిటీగా ఎన్నుకొనబడిన వారు.

1) అధ్యక్షులు మెండి భాస్కర్ భూర్గంపాడు

2) ఉపాధ్యక్షులు గట్టుపల్లి తిమోతి ములుగు జిల్లా, 3) సెక్రెట్రీ. కొండ్రు శ్యాంబాబు దమ్మపేట,

4 )జాయింట్ సెక్రెట్రీ కె. బాబురావు అదిలాబాద్

5) ట్రెజరర్ కంగాల పౌలూ చర్ల,

కమిటీ నంబర్స్, 6) తాటి నతనయేల్ పాలవంచ

7) మడకం ప్రసాద్ దమ్మపేట, 8) ఉబ్బ ఇసాక్ దుమ్ముగూడెం, 9) తాటి మహేష్ భూర్గంపాడు, 10) న్యూస్ రిపోర్టర్ పోడియం తిమోతి భూర్గంపాడు, కమిటీ సలహా పెద్దలు,

12) కలితి యోహాన్ యోహాను ఇల్లందు,

13) సున్నం సజీవం అన్నపురెడ్డిపల్లి,

14) వాసం యోహాన్ చర్ల, ఆంధ్ర రాష్ట్రం నుడి తెలంగాణ రాష్ట్రం నుండి అన్ని మండలాల నుండి తెలంగాణ రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడానికి వచ్చిన జాతీయ ఆదివాసి దైవ సేవకులకు అందరికీ వందనాలు చెప్పారు





# స్వయం సహాయక బృందాలకు రూ.5 కోట్ల 78 లక్షల రుణాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారె

**దమ్మపేట అక్టోబర్ 8 నవభూమి ప్రతినిధి:** దమ్మపేట మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ వెనుక గల టీ డబ్ల్యూ ఆర్ ఎస్ పాఠశాల ఆవరణంలో ప్రభుత్వం బ్యాంకు లింకేజీ ద్వారా స్వయం సహాయక బృందాలకు మంజూరు చేసిన నిధుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా నియోజకవర్గ మహిళలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం మండలంలోని 57 గ్రామాలలో ఉన్న 1333 స్వయం సహాయక బృందాలలో ముందుగా మంజూరైన మీసేవ సెంటర్లు, పాడి పరిశ్రమ, మహిళలకు కుట్టు మిషన్లు, పెరటి కోళ్ల పెంపకం,మైక్రో ఎంటర్ప్రైజెస్, చేపల పెంపకం, ఫుడ్ కోర్ట్,అమ్మ ఆదర్శ పాఠశాలలు మొదలగు యూనిట్లకు మంజూరైన 5 కోట్ల 78 లక్షల రూపాయల చెక్కును సంబంధిత సంఘాలకు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా అందించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని స్వయం సహాయక బృందాలకు బ్యాంక్ లింకేజ్



ద్వారా ప్రభుత్వం 30 కోట్ల రూపాయలు కేటాయించిందని ప్రతి స్వయం సహాయక బృందాల అభివృద్ధికి ఈ నిధులు కేటాయించటం జరుగుతుందని ఈ నిధులను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా బలోపేతం అవ్వాలని ఈ నిధులు సక్రమంగా వినియోగించుకుని మంచి గుర్తింపు తెచ్చుకుంటే తన నిధుల నుంచి మరొక కోటి రూపాయలు అదనంగా స్వయం సహాయక బృందాల అభివృద్ధి కి అందిస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల






నాయకులు, అధికారులు, స్వయంసహాయక బృందాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# కిన్నెరసాని పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలి: జిల్లా కలెక్టర్

**పాల్వంచ అక్టోబర్ 8 నవభూమి ప్రతినిధి:** కిన్నెరసాని పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. మంగళవారం కిన్నెరసాని ప్రాజెక్టు పార్కు లో చేయ వలసిన అభివృద్ధి పనులు, పర్యాటకులకు కల్పించవలసిన సౌకర్యాల పై జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. పార్కు లో పిల్లలు ఆడుకోవడానికి జారుడు బండ, వెదురుతో నీడ సౌకర్యం, పరిసల్ బోటింగ్, బాత్రూంల ఏర్పాటు, మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. అదే విదంగా పర్యాటకులు భోజనాలు చేయటానికి కోతుల ఇబ్బంది లేకుండా షెడ్ చుట్టూ మెస్ ఏర్పాటు చేయాలని సూచించారు. డ్వాక్రా సంఘాల ద్వారా క్యాంటీన్ ఏర్పాటు చేసి, తక్కువ ఖర్చుతో స్నాక్స్, టిఫిన్లు, భోజనం ఏర్పాటు చేయాలని సూచించారు. ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా వెలగా, మారేడు, కరక్కాయ, మేడి, అల్లనేరేడు, బంక నక్కేరు తాండ్ర వంటి మొక్కలు వరుస క్రమంలో



నాటించాలని, ఉపాధి హామీ పథకం ద్వారా పెరుకులేషన్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించిన పూర్తి ప్రతిపాదనలు వారం రోజులలో పంపించాలని అటవీ అధికారుల ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి, తహసిల్దార్ జి వివేక్, ఎంపీఓ నారాయణ, ఏఈ సురేష్ , సెక్షన్ ఆఫీసర్ కిషన్, ఏపీవో పోరండ్ల రంగా, ఆర్ఐ హాచ్చ, కార్యదర్శి శ్రీనివాస్, బీట్ ఆఫీసర్ రాములు తదితరులు పాల్గొన్నారు.





# కేటీపీఎస్ బొగ్గు వ్యాగన్‌లో మృతదేహం

**పాల్వంచ-నవభూమి:** పాల్వంచ కేటీపీఎస్ అయిదో దశకు రవాణా చేసే బొగ్గువ్యాగన్‌లో మంగళవారం తెల్లవారుజామున మృతదేహం లభ్యమవటం కలకలం రేపింది.

మృతుడు సుజాతనగర్ మండలం సీతంపేటకు చెందిన గుగులోత్ రమేశ్(35)గా గుర్తించారు. కొత్తగూడెం రుద్రంపూర్ నుంచి వ్యాగన్ బొగ్గు లోడుతో రావడంతో దిగుమతి చేసుకొనే క్రమంలో మాడిల్స్‌లో వేసిన బొగ్గు కిందికి రాకపోవడంతో సంబంధిత ఉద్యోగులు గ్రిడ్‌లో చూస్తే మృతదేహం కనిపించింది. కర్మాగారం సీఈ మేక ప్రభాకర్‌రావు, ఎస్ఈ కృష్ణ, రైల్వే అధికారులతో పాటు పట్టణ పోలీసులకు సమాచారం చేరవేశారు. మృతదేహాన్ని ఆసుపత్రికి తీసుకొచ్చి శవపరీక్ష నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేటీపీఎస్ అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

రెండు నెలల వ్యవధిలో దంపతుల మృతి: హైదరాబాద్ వెళ్తానని మూడు రోజుల క్రితం ఇంటి



నుంచి బయటకొచ్చిన వ్యక్తి అనూహ్యంగా పాల్వంచ కేటీపీఎస్ విద్యుత్కేంద్రంలో శవమై కనిపించటంతో సీతంపేటలో విషాదఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. గుగులోత్ రమేశ్ భార్య దివ్య రెండు నెలల క్రితమే ఆరోగ్య సమస్యతో చనిపోయారు. తాజాగా రమేశ్ మృతదేహం లభ్యమైంది. రమేశ్‌కు కుమార్తె భవాని(7) తనయుడు సాయిమణికంఠ(5) ఉన్నారు. తల్లిదండ్రులిద్దరూ రెండు నెలల వ్యవధిలో మరణించడంతో చిన్నారులు అనాథలుగా మారారు. రమేశ్ తండ్రి బిచ్చ లేరు. తల్లి చంద్రి వృద్ధురాలు. అతడి సోదరుడు రవికుమార్ దివ్యాంగుడు కావడంతో చిన్నారుల ఆలనాపాలనా ప్రశ్నార్థకంగా మారింది.

# పాల్వంచలో ఘనంగా తెలంగాణ ఉద్యమ కారుడు కొత్త కృష్ణారెడ్డి సంస్మరణ సభ

## కృష్ణారెడ్డి తెలంగాణ ఉద్యమ కెరటం వక్తల వెల్లడి



**పాల్వంచ అక్టోబర్ 8 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక భూమిక పోషిస్తూ, రాష్ట్ర సాధనే లక్ష్యంగా జీవితాన్ని త్యాగం చేసిన మహానేత కృష్ణారెడ్డి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఉద్యమనాయకుడు కీ"శే" కొత్త కృష్ణారెడ్డి 9వ వర్ధంతి సభను పాల్వంచలో ఘనంగా నిర్వహించారు. టఫ్ జిల్లా అధ్యక్షుడు మంజూర్ అలీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు, పట్టణ ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కొత్త కృష్ణారెడ్డి తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించారని కొనియాడారు. ఉద్యమంలో ఆది నుంచి అంతం వరకు పాల్వంచ ప్రజలను చైతన్య పరిచిన వ్యక్తి కృష్ణారెడ్డని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను తెలియజేస్తూ 2001 నుండి టిఆర్ఎస్ ఆవిర్భావంలో కీలక పాత్ర పోశించి, ప్రజలను చైతన్యం చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడుగా మెలిగిన గొప్ప ఉద్యమ నాయకుడని కొనియాడారు. రాష్ట్రం ఆవిర్భావించిన కొద్ది కాలానికే ఆయన మరణించడం అత్యంత బాధాకరమన్నారు. కొత్త కృష్ణా రెడ్డి ఆశయాలకనుగుణంగా నడుచుకోవాలని, పాల్వంచలో కొత్త కృష్ణారెడ్డి విగ్రహాన్ని నెలకొల్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, జర్నలిస్టులు చంద్ర నరసింహారావు, తోట శ్రీను, క్రిష్ణా రెడ్డి కుమారుడు కొత్త వెంకట్ రెడ్డి, అరుణ్ రెడ్డి, టీయూఎఫ్ యువజన విభాగం రాష్ట్ర కన్వీనర్ మసూద్, జై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సయ్యద్ రషీద్, బుడగం నాగేశ్వరరావు, సింధూ తపస్వి, అయిత గంగాధర్ రావు, రేగళ్ల శ్రీను, బరగడి దేవదానం, పప్పు సుబ్బారావు, ఇజ్జగాని రవిగౌడ్, బొల్లం భాస్కర్, ఎస్ డి టి హుస్సేన్, కట్టా అయిలయ్య, వెల శ్రీను, మంగళగిరి పూర్ణ, తాళ్లూరి సత్యనారాయణ, జయసింహారెడ్డి, భాష, జల్లారపు నాగేశ్వరరావు, ఉబ్బన శ్రీను, ఏస్ రామచందర్, నవభరత్ రాము, రామడుగు రామాచారి, చవ్వా సంతోష్, నబి, యోగి నాయక్, సురేష్ నాయక్, అబ్దుల్, సంపత్, ఆదిల్, అఖిల్ మహర్షి, బిల్లా సృజిత్, బిల్లా ముత్యం, రేగలగడ్డ అర్జున్, సముద్రాల ప్రభాకర్, లక్ష్మణ్, వర్ర తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో మార్క్ ఫెడ్ పాలకవర్గం సమావేశం

### పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల






**పాల్వంచ అక్టోబర్ 8 నవభూమి ప్రతినిధి:** తెలంగాణా రాష్ట్ర మార్క్ ఫెడ్ 30వ పాలకవర్గం సమావేశం హైదరాబాద్ లో నిర్వహించారు. మంగళ వారం హైదరాబాద్ లోని మహాత్మా గాంధీ మార్క్ ఫెడ్ భవనంలో జరిగిన పాలకవర్గం సమావేశంలో డైరెక్టర్, ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు ఇతర పాలకవర్గం సభ్యులు పాల్గొని వివిధ అంశాలపై చర్చించారు.

**నూతన ఎండీ, చైర్మన్ లను సన్మానించిన కొత్వాల**

ఈ సందర్బంగా కొత్వాల నూతనంగా మేనేజింగ్ డైరెక్టర్ గా భాద్యతలు చేపట్టిన వి శ్రీనివాసరెడ్డిను, చైర్మన్ మార గంగారెడ్డి, వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ లను సన్మానించారు. ఈ సమావేశంలో మార్క్ ఫెడ్ డైరెక్టర్ లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చర్చిని అనాధ ఆశ్రమాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి





**తిరుమలాయపాలెం నవ భూమి అక్టోబర్ 8 :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని జల్లెపల్లి గ్రామంలో కల్వరి మహిళా స్వరం సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన చర్చి అనాధ ఆశ్రమాన్ని మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. జల్లేపల్లి గ్రామంలో ఇంత పెద్ద చర్చి ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, క్రైస్తవ సోదరులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ జాన్ వసంతమ్మ. సంఘం నాయకులు దేవరకొండ కళ్యాణి ప్రకాష్ గాదరి సైదులు వీరస్వామి మనోహర్ అనూష నిర్మల భవాని ఇర్రి పద్మ రేణుక తదితరులు పాల్గొన్నారు

## జోనల్ స్థాయిలో బంగారు పతకం సాధించిన ఎస్ఐ రాణా ప్రతాప్



**జూలురుపాడు, అక్టోబర్ 08 (నవ భూమి ప్రతినిధి):** గత కొంతకాలంగా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ బానోత్ రాణా ప్రతాప్ విధి నిర్వహణలో సాధిస్తున్న ఫలితాలను బట్టి ప్రజలకు అందిస్తున్న సేవల విషయంలో రాష్ట్ర, జిల్లా స్థాయి పోలీసు ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకుంటున్నారు. గత నెలలో నిషేధిత మాదకద్రవ్యాలను అరికట్టడంలో విశేష కృషి చేసినందుకు తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (టి – న్యాబ్) రాష్ట్ర డైరెక్టర్ సందీప్ శాండిల్య ఆధ్వర్యంలో జరిగిన కార్య క్రమాల లో ప్రతిభను గుర్తించిన భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ప్రశంస పత్రంతో అభినందించారు. జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా డివిజన్ లోనే అత్యధిక కేసులు రాజీ చేసినందుకు కొత్తగూడెం డిఎస్పి షేక్ అబ్దుల్ రెహమాన్ చేతుల మీదుగా రివార్డు అందుకున్నారు. తాజాగా మంగళ వారంవరంగల్ జిల్లాలో నిర్వహించిన పోలీస్ డ్యూటీ మీట్ లో జోనల్ స్థాయిలో ప్రోగ్రాం ఎబిలిటీ టెస్ట్ లో రాణా ప్రతాప్ బంగారు పతకాన్ని సాధించారు. ఈ అవార్డును వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా అందుకున్నారు. జూలూరుపాడు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గా విధులలో చేరిన అనతి కాలంలోనే విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకుంటున్న ఎస్ఐ రాణా ప్రతాప్ ను మండల ప్రజలు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. రాబోయే రోజులలో ప్రజలకు మెరుగైన సేవలు అందించి మంచి అధికారిగా గుర్తింపు పొందాలని ఆకాంక్షిస్తున్నారు.

## కిడ్నీ బాధితునికి ఆర్థిక సహాయం అందజేసిన శ్రీనివాస్ రెడ్డి



**తిరుమలాయపాలెం నవభూమి అక్టోబర్ 8:** తిరుమలాయపాలెం మండలం జల్లెపల్లి గ్రామానికి చెందిన, దారా మల్సూర్, రమణ అనే దంపతులకు కిడ్నీలు బాగాలేదని తెలుసుకున్న ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుర్రాల శ్రీనివాస్ రెడ్డి స్పందించి .20000 రూపాయలు మంగళవారం బాధితుని గృహానికి వెళ్లి పరామర్శించి, హార్దిక సహాయం అందజేశారు ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ముందుకు వచ్చాను అని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో, కొమ్ము వీరబాబు కొమ్ము రాము భరత్ చామకూరి శేఖర్ మహమ్మద్ హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

## హ్యాట్రిక్ విజయాన్ని అందించిన హర్యానా ప్రజలకు కృతజ్ఞతలు

### -నున్నా రవికుమార్





**తిరుమలాయపాలెం నవభూమి అక్టోబర్ 8:** కుసుమంచిలో మంగళవారం భారతీయ జనతా పార్టీ హర్యానాలో విజయం సాధించిన సందర్భంగా విజయోత్సవాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాలేరు అసెంబ్లీ అభ్యర్థి నున్నా రవికుమార్ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ హర్యానా ప్రజలు మూడో సారి భారతీయ జనతా పార్టీ కి అవకాశం ఇచ్చి డబల్ ఇంజన్ సర్కారు ద్వారా మరింత అభివృద్ధి జరుగుతుంది అని నమ్మకంతో నరేంద్ర మోడీపై నమ్మకంతో భారతీయ జనతా పార్టీపై నమ్మకంతో ఓట్లు వేసిన హర్యానా రాష్ట్ర ప్రజలకు గెలిసినటువంటి ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు ఎంతో విశ్వాసంతో భారతీయ జనతా పార్టీ విజయం కోసం పార్టీ కార్యకర్తలు నిబద్ధతతో అహర్నిశలు శ్రమించి విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు కుసుమంచి సెంటర్లో టపాసులు పేల్చి స్వీట్లు పంచుకున్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గడ్డం వెంకటేశ్వర్లు జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు రవి రాథోడ్ జిల్లా నాయకులు బెల్లం మురళి దాసరి వెంకటేశ్వర్లు మండల ప్రధాన కార్యదర్శి నరేష్ %ూ% వెంకన్న బద్దం వెంకట్ రెడ్డి గుండా ఉపేందర్ రెడ్డి భద్రయ్య పిట్టల వేణు గుండా విజయ్ పాల్ రెడ్డి దాసరి దుర్గయ్య కీర్తి ప్రభాకర్ సిత్తారి శేఖర్ మండల నాయకులు పాల్గొన్నారు

# ఆదివాసి విద్యా కుసుమాలు

## అక్క తమ్ముళ్లకు స్కూల్ అసిస్టెంట్ పోస్టులు





**ఏనుకూరు, నవభూమి, అక్టోబర్ 2024:** డీఎస్సీ స్కూల్ అసిస్టెంట్ ఫలితాలలో గిరిజన గ్రామమైన కాలనీ నాచారంలో ఒకే ఇంట్లో అక్క తమ్ముడు ఇద్దరు స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు ఎంపికైనారు . వీరి తండ్రి బొర్ర రామ్ కోటి వారి చిన్నతనంలోనే చనిపోగా తల్లి మంగతాయి కుమార్తే, కుమారుడును ఎంతో కష్టపడి చదివించింది. తెలంగాణా ప్రభుత్వం ఈరోజు విడుదల చేసిన డీఎస్సీ ఫలితాలలో అక్క బొర్ర జ్యోతి స్కూల్ అసిస్టెంట్ తెలుగు, తమ్ముడు బొర్ర శ్రీను స్కూల్ అసిస్టెంట్ బయాలజీ నందు సెలెక్ట్ అయినట్లుగా డీఎస్సీ కమిటీ నుండి ఫోన్ కాల్ వచ్చినట్లు తెలిపారు. వీరిరువురు రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదు గా జాయినింగ్ ఆర్డర్ లు తీసుకోబోతున్నారు. ఒకే ఇంట్లో ఇరువురికి ఉద్యోగం రావడం పట్ల గ్రామస్థులు, గ్రామ పెద్దలు, గ్రామం లోని సీనియర్ ఉద్యోగులు అక్కా తమ్ముళ్లకు శుభాకాంక్షలు తెలిపారు. అక్క తమ్ముళ్లకు ఆదివాసి ఉద్యోగుల సంక్షేమ మరియు సాంస్కృతిక సంఘం, ఉమ్మడి ఖమ్మం జిల్లా పక్షాన, ఏన్కూర్ కొమరం భీమ్ ఫౌండేషన్ పక్షాన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# కొందరు ఆర్‌యంపిల చికిత్సపై తక్షణ చర్యలు చేపట్టాలి

## ప్రజాపంథా పార్టీ డిమాండ్

**చర్ల అక్టోబర్ 8 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో ఆదివారం రాత్రి ఆర్ యం పి చేసిన వైద్యం వికటించి చనిపోయిన అమ్మాయి మృతి పట్ల వారే బాధ్యత వహించాలి. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే ప్రజాపంథా పార్టీ చూస్తూ ఊరుకోదు.(డి యం అండ్ హెచ్ ఓ) స్పందించి సంబంధిత ఆర్ యం పి పై చట్టపర కఠినమైన చర్యలు చేపట్టాలి(డి యం అండ్ హెచ్ ఓ) ఆర్ యం పి ల కేంద్రాలను తక్షణ తనిఖీలు చేపట్టాలి. చర్ల మండల కేంద్రంలోని డీవీకే భవన్లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పార్టీ అత్యవసర సమావేశం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి పార్టీ భద్రాచలం డివిజన్ నాయకులు కొండా చరణ్ పాల్గొని మాట్లాడుతూ చర్ల మండలంలో కొందరు ఆర్ఎంపీలు తమ హద్దులు దాటి వైద్యం చేస్తున్నారని ఆ వైద్యం కాస్త వికటించి ప్రజలు నిండు ప్రాణాలను కోల్పోతున్నారని ఆయన మండిపడ్డారు. దీనికి నిలువెత్తు నిదర్శనం రెండు రోజుల క్రితం ఒక అమ్మాయి చర్ల లో ఒక ఆర్ యం పి కేంద్రంలో మరణించడమే అని గుర్తు చేశారు. ఇటీవల కాలంలో పాల్వంచ ప్రాంతంలో ఐదేళ్ల పసివాడు వైద్యం నిమిత్తం స్థానిక ఆర్ఎంపీని ఆశ్రయించగా ఆ పసివాడికి వైద్యం వికటించి శరీరం మొత్తం రక్తపు బొగ్గలు వచ్చి నరకం అనుభవించి చనిపోయిన విషయం నిజం కాదఅని గుర్తు చేశారు. దీనికి కారణం ఆర్ యం పి వైద్యం కాదా అని ప్రశ్నించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆర్ఎంపీలపై ఈ ప్రభుత్వం తక్షణమే విచారణ జరిపి నిజ నిజాలు నిర్ధారించి చర్యలు చేపట్టాలని తద్వారా ప్రజల ప్రాణాలు కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యను అనేకసార్లు లేవనెత్తినప్పటికీ ఈ ప్రాంత డి ఎం అండ్ హెచ్ ఓ ఆర్ఎంపీల కేంద్రాలను ఎందుకు తనిఖీలు చేపట్టడం లేదని ఆయన ప్రశ్నించారు. తక్షణమే ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కొందరు ఆర్ఎంపీలపై చట్టరిత్య చర్యలు చేపట్టాలని ఆయన ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిఎడల నష్టపోయిన బాధిత కుటుంబాలను ఐక్యం చేసి ప్రజల ప్రాణాలను కాపడుకోవడం కోసం సి పి ఐ యం ఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమ బాట పడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ చర్ల మండల కార్యదర్శి కొండా కౌశిక్, మండల నాయకులు చెన్నం మోహన్, రేగా అంద్రయ్య తదితరలు పాల్గొన్నారు.



# రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు వితరణ




**చర్ల అక్టోబర్ 8 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం వ్యవస్థపకులు డాక్టర్ డిఎన్. కుమార్ సారద్యంలో ఆయన కుమారులు స్వర్గీయ రాహుల్ జయంతి సందర్బంగా చర్ల మండలంలోని మారుముల గిరిజన గ్రామం అయిన రామచంద్రపురంలోని ముప్పై ఐదు కుటుంబాలకు రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం అధ్యాపక బృందం మంగళవారం సుమారు 90 వేల రూపాయలు విలువ చేసే నిత్యవసర సరుకులయిన మంచినూనె, కందిపప్పు, తదితర వస్తువులతో పాటు కూరగాయలను, దుస్తులను, చీరలను, దుప్పట్లను, చెప్పులను వితరణచేశారు. ఈ సందర్భంగా రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం ప్రధానోపాధ్యాయులు వర్మ రాజు మాట్లాడుతూ రాహుల్ విద్యాలయం వ్యవస్థాపకులు డాక్టర్ డీఎన్. కుమార్, డాక్టర్ ప్రతిభ దంపతుల కుమారుడు రాహుల్ జయంతి రోజు ఈ వితరణ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. వర్షాలు విపరీతంగా రావడంతో రామచంద్రపురం గ్రామస్తులు దాదాపు నెలరోజుల పాటు వారి గ్రామానికే పరిమితం అయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కున్నారని తెలిసిన వెంటనే చలించిపోయి ఆ గ్రామస్తులకు మన వంతుగా సహాయం చేయాలని డాక్టర్ కుమార్ చెప్పటంతో ఆయనతో పాటు మా ఉపాధ్యాయ బృందం, మా విద్యార్థులు అందరూ సహకరించడం తోనే ఈ కార్యక్రమం విజయవంతం అయిందని అన్నారు. కాగా గత నెలలో సైతం రాహుల్ విద్యాలయం ఖమ్మం వరద బాధితులకు లక్ష రూపాయలు వితరణ ఇవ్వడం తెలిసినదే. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ఉపాధ్యాయ బృందంను, సహకరించిన విద్యార్థులను రాహుల్ విద్యాలయం వ్యవస్థాపకులు డాక్టర్ డీఎన్. కుమార్, డాక్టర్ ప్రతిభ లతో పాటు ఎడ్యుకేషనల్ డైరెక్టర్ టీవీ పీసీ శాస్త్రి, తల్లిదండ్రులు పలువురు అభినందించారు.

# పారిశుధ్య కార్మికులను ఢీకొన్న లారీ ముగ్గురు కార్మికులకు గాయాలు



**సత్తుపల్లి, నవభూమి, అక్టోబర్ 8 :** మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను లారీ ఢీకొన్న సంఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం ఉదయం బాలాజీ థియేటర్ ఎదురుగా ఉన్న ఫుట్ పాత్ పక్కన పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తుండగా విశాఖపట్నం నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న లారీ ఢీకొంది. ఈ సంఘటనలో గాంధీనగర్ కు చెందిన ఇడుపులపాటి వెంకటేశ్వరరావు, తడికమళ్ళ మరియమ్మ, వెంగళరావు నగర్ కు చెందిన తాళ్ల వెంకమ్మలకు గాయాలయ్యాయి. వీరిని సత్తుపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించగా ముగ్గురు పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారన్నారు. విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్, చల్లగుళ్ల నరసింహారావు, గాదే చెన్నకేశవరావు, బత్తుల భరత్, ఎండి కమల్ పాషా, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ సిపిఐ నాయకులు దండు ఆదినారాయణ నిమ్మటూరి రామకృష్ణ క్షతగాత్రులను పరామర్శించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ కిరణ్ తెలిపారు.

# ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శిగా సనప విష్ణువు



గుండాల అక్టోబర్ 8 నవభూమి: మేడారం జంపన్న భవన్ నందు ఆదివాసి సంక్షేమ పరిషత్ చీఫ్ అడ్వైజర్ కోర్స వెంకటేశ్వర్లు ఏటిఏ స్టేట్ ప్రెసిడెంట్ కల్లూరి జయబాబు ఆధ్వర్యంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్రంలోని అన్ని జిల్లా కమిటీల ఆమోదం ద్వారా పాత కమిటిని రద్దుపరిచటం జరిగిందనీ రాష్ట్ర నాయకులు సనప విష్ణువు అన్నారు. మరల నూతన నూతన కమిటీ మేడారం సభలో ఏఎస్పీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా సనప విష్ణు ని ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది.అనంతరం నూతన రాష్ట్ర కార్యదర్శి సనప విష్ణు గారు మాట్లాడుతూ లంబాడీల కు %ూ% రిజర్వేషన్ కోర్ట్ ద్వారా రద్దు చెపించడానికి నూతన కమిటీ నూతన ఉద్యమం నిర్మాణం చేసి సాధించాలని,అదేవిధంగా %+.ా.చీశీ%:03 చట్టం చేయడానికి ప్రజలకు అవగాహన సదస్సులు పెట్టి ఉద్యమానికి సిద్ధం చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు ఎంపిక శిక్షణ శిబిరం



**గుండాల అక్టోబర్ 8 నవభూమి:** గుండాల మండలంలో దివ్యా%శీ%గులకు సహాయ ఉపకరణాలు ఎంపిక కోసం శిబిరం ఆర్టిఫిషయల్ లింబ్ మాన్యుఫాక్టరింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో వికలాంగులు ఆ పరికరాలు కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాది కల్పనా అధికారి విజేత, గుండాల ఎంపిడిఓ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మీకోసం మేమున్నాం సంస్థ ద్వారా ఆర్థిక సహాయం అందజేత



చర్ల అక్టోబర్ 8 నవభూమి ప్రతినిధి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని విజయకాలనీ కి చెందిన పసల నాగయ్య నాగమణి ల కొడుకైన పసల నవీన్ (ట్రాక్టర్ డ్రైవర్)భాను భవాని లకు పుట్టిన శిశువు పురిటిలోనే ఉమ్మినీరు త్రాగడం వలన ఊపిరితిత్తులకు ఇన్ఫెక్షన్సోకి ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లిపోవడంతో ఖమ్మం లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చారు. ప్రస్తుతం ఐసియు లో ఇంక్యుబేటర్ పై ఉంచి ఆక్సిజన్ తో చికిత్స అందిస్తున్న పరిస్థితి. ఇప్పటి వరకు తనకు ఉన్న కొద్ది జాగా అమ్మి 4 లక్షల రూపాయల వరకు ఖర్చు అవ్వగా ప్రతీరోజూ ఆసుపత్రి ఖర్చులతో పాటూ 4, 5 వేల రూపాయలు వరకు మందులు కొనవలసి రావడంతోఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతూ, సాయం కోసం మీకోసం మేమున్నాం టీం ను ఆశ్రయించడంతో ఈ ఫండ్ రైజింగ్ పోస్టు పెట్టి సేకరించిన ఇరవై వేల రూపాయలను మంగళవారం ఉదయం ఇర్ప అనసూయ టీచర్ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. కష్టకాలంలో ఉన్న పేద కుటుంబాలను ఆదుకొనే క్రమంలో మీకోసం మేమున్నాం టీం కు సహకరిస్తూన్న దాతలకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రతీ ఒక్కరూ కూడా తమ బాధ్యతగా ముందుకొచ్చి పేదవారి కష్టాల్లో భాగస్వాములవ్వాలని చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ కోరారు. ఈ కార్యక్రమంలో దొడ్డ ప్రభుదాస్, సరెం సమ్మయ్య, దొడ్డి సూరిబాబు, కోల్లపూడి సందీప్, బూహ్యావరపు ప్రతాప్, రామ్మోహన్, పున్నం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కార్డు ద్వారా అర్హులకు

# ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు

- రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- జల్లేపల్లి గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి







**తిరుమలాయపాలెం, నవ భూమి అక్టోబర్ 8 :**కుటుంబ కార్డు ద్వారా అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం మంత్రి, పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి జల్లేపల్లి గ్రామంలో ఎం.జి.ఎన్.ఆర్.జి.ఎస్. నిధులు రూ. 20 లక్షల అంచనాతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జల్లేపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయలు ఖర్చు చేసి పంచాయతీ సొంత భవనాన్ని ప్రారంభించుకోవడం సంతోషకరమని అన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అక్టోబర్ నెలాఖరు నాటికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద కుటుంబ కార్డు అందించేందుకు సర్వే జరుగుతుందని అన్నారు. కుటుంబ కార్డు ద్వారా రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ, పెన్షన్, రుణమాఫీ మొదలగు అన్ని సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. గ్రామంలో అవసరమైన సిసి రోడ్లను చేపట్టి సంవత్సరం లోపు పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. కుటుంబ కార్డు ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. రూ. 2 లక్షల వరకు రుణాలు ఉన్న కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదని, వారు భయపడాల్సిన అవసరం లేదని, త్వరలోనే అర్హులందరికీ రుణమాఫీ సొమ్ము జమ చేస్తామని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి గ్రామంలో పంచాయతీ భవనం ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, అవసరమైన చోట నూతన భవనాలు మంజూరు చేస్తామని, పురోగతిలో ఉన్న భవనాలను మంత్రి సహకారంతో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీలలో ఉన్న రోడ్డు, డ్రైయిన్ ఇబ్బందులను క్రమ పద్ధతి ప్రకారం పరిష్కరిస్తామని అన్నారు. పంచాయతీకి సొంత భవనం చాలా ఉపయోగపడు తుందని, గ్రామంలో చిన్న, చిన్న సమావేశాల నిర్వహణకు మంచి వేదిక అవుతుందని అన్నారు. గ్రామ పంచాయతీ భవనంలో ఒక రూమ్ ను స్థానిక యువత కోసం రీడింగ్ రూమ్ గా ఏర్పాటు చేసుకోవాలని, దీనికి అవసరమైన పుస్తకాలు, ఇతర సహకారం జిల్లా యంత్రాంగం అందజేస్తుందని అన్నారు. అనంతరం తిరుమలాయపాలెం ఎంపీడీఓ కార్యాలయంలో 35 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి పథకం క్రింద ఒక్కో జంటకు లక్షా 116 రూపాయల చొప్పున మొత్తం 35 లక్షల 4 వేల 60 రూపాయలను అందజేశారు. అదే విధంగా తిరుమలాయపాలెం మండలానికి చెందిన 48 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద మొత్తం 17 లక్షల 28 వేల రూపాయల చెక్కులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ గణేష్, తిరుమలాయపాలెం మండల తహశీల్దార్ రామకృష్ణ, ఎంపీడీఓ సిలార్ సాహెబు, ఎంపీ ఓ సూర్యనారాయణ కాంగ్రెస్ జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ కోట్ల కిరణ్ ఉన్నం వెంకయ్య మిరియాల విక్రం రెడ్డి వెన్నం సుధాకర్ రెడ్డి ఎల్ శేఖర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ జెడ్పీటిసి బెల్లం శ్రీనివాస్ మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్ నాయక్ రామ్ సహాయం అరవింద రెడ్డి మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి లంజపల్లి శ్రీనివాస్ బి కోటి బి సిమ్లా నాయక్ చిప్పరపల్లి రమేష్ తురక వేణు చింతల వెంకట్ అన్ని పత్తి రవి దళితుల యుగంధర్ మేకల సైదులు దూదిమెట్ల వెంకట్ అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పోడు సాగుదారులకు హక్కు పత్రాలు కల్పించాలి

### పోడు సాగుదారులపై ఫారెస్ట్ దాడులు ఆపాలి

### పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్





ములకలపల్లి అక్టోబర్ 8 నవభూమి: ములకలపల్లి మండలంలో ఎన్నికలకు ముందు పోడుభూములకు శాశ్వత పరిష్కారం చూపి మిగిలివున్న పోడు సాగుదారులకు పట్టాలు ఇస్తానని వాగ్దానం చేసిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సాగుదారులకు హక్కు పత్రాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. మంగళవారం నాడు మాదారం లో జరిగిన శాఖ మహాసభ లో పాల్గొని మాట్లాడుతూ.గత పాలకవర్గాలు మాదిరి ఇప్పటి ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు ఇవ్వకపోతే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఇంకా అర్హత ఉండి గత నలభై సంవత్సరాలుగా సాగుచేసుకుంటున్న భూమికి అధికారుల నిర్లక్ష్యం వలన చాలామంది సాగుదారులకు హక్కు పత్రాలు రాలేదని నేటికీ వారిపై పారెస్ట్ అధికారులు నిర్భంధం విదిస్తూ సాగుకు ఆటంకం కలిగిస్తున్నారని పట్టాలు రాలేదని సాకు చూపించి పారెస్ట్ అధికారులు సాగుదారులనుండి భూమినీ బలవంతంగా తీసుకునే కుట్ర చేస్తున్నారని, ఈ రకమైన చర్యలకు ప్రభుత్వం మద్దతునిస్తుందనే అనుమానం కలుగుతున్నదని ఇదే వాస్తవమైతే పోడు సమస్యను అజెండాగా తీసుకొని గతంలో మాదిరి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన, పోరాటలకు సిద్ధం అవుతామని అన్నారు. స్థానిక సంస్థలలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని, గ్రామపంచాయితీ లకు వెంటనే ఎన్నికలు జరిపి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు,నాయకులు ఊకంటి రవికుమార్, పొడియం వెంకటేశ్వర్లు, గౌరి నాగేశ్వరరావు, రావుజా, వినోద్, వెంకట్రావు, ఇందిర, నీలా, నాగబాబు, సత్యం, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## టిజీ ఈఎంఆర్ఎస్ రాష్ట్ర కమిటీ ఎన్నిక



గుండాల అక్టోబర్ 8 నవభూమి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కిరాణా వర్తక సంఘం భవన్ లో తెలంగాణ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నాన్ టీచింగ్ అవుట్సోర్సింగ్ ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర నూతన కమిటీ సోమవారం ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి నరేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోద్దికోల శిరీష, రాష్ట్ర కోశాధికారి సోయం రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన రాష్ట్ర కమిటీ ఎన్నికైన సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసి బిడ్డగా తమ నియమాకానికి సహకరించిన 33 జిల్లాల అధ్యక్షులకు, ప్రధాన కార్యదర్శిలకు సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో 7 ఎంబిడి, 151- టిజీ ఈఎంఆర్ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్ఎంపీ వైద్యం ఆదివాసి మహిళలకు శాపంగా మారుతుంది

- వర్కింగ్ ప్రెసెంట్ పూనెం ప్రతాప్
- వైద్యం వికటించి మృతి చెందిన ఆదివాసి మహిళకు నష్టపరిహారం చెల్లించాలి



**చర్ల అక్టోబర్ 8 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోమవారం నాడు చర్ల మండలం చిమలపాడు గ్రామంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సమావేశానికి జి ఎస్ పి మండల వర్కింగ్ ప్రెసెంట్ పూనెం వరప్రసాద్ అధ్యక్షత ములుగు కార్యనిర్వాహక అధ్యక్షులు పూనెం ప్రతాప్ పాల్గొని మాట్లాడుతూ ఏజెన్సీలో ఆర్ఎంపీలు వచ్చీరాని వైద్యం చేస్తూ అమాయకపు ఆదివాసులు ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. ఇందుకు నిదర్శనమే ఆదివారం రోజు రాత్రి ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో ఎదిర గ్రామానికి చెందిన యాలం గంగోత్రి (22) ఆర్ఎంపి వైద్యం వికటించి మహిళ మృతి చేదిందని ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతంలో వైద్య అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల ఆర్ఎంపీల ఆగడలు రోజురోజుకి పెరుగుతూనే ఉన్నాయని, అధికారులు ఇలాంటి ఘటన పుణరావృత్తి కాకుండా ఆర్.ఎం.పి ప్రైవేట్ ఆసుపత్రి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు, మృతి చెందిన ఆదివాసి మహిళ జ్వరం విషమించినా కూడా కాసులకి కకుర్తి పడి ఆర్ఎంపీ తెలిసితెలియని వైద్యం చేశాడని అన్నారు. డాక్టరు వృత్తిలో ఉంటూ ఇలాంటి అగత్యాలకు పాల్పడకుండా ప్రతి ఒక్క ఆర్ఎంపీ వైద్యశాలపై డిఎంహెచ్ఓ పరివెక్షించలని అన్నారు. చనిపోయిన ఆదివాసి మహిళకు నష్టపరిహారం అందేలా చూడాలని, అలాగే ప్రైవేట్ దవాఖాన పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో గొండ్వాన సంక్షేమ పరిషత్ అధ్వర్యంలో రాస్తారోకో నిర్వహింస్తమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పర్షిక అనిల్, వంశీ, తనీష్ తదితరులు పాల్గొన్నారు.

# భూమిని, పరిశ్రమలను జాతీయం చేసి కులాన్ని, ప్రైవేటీకరణను రద్దు చేయండి

## బిఎస్పీ జిల్లా ఇన్చార్జీ తడికల శివకుమార్



**చర్ల అక్టోబర్ 8 నవభూమి ప్రతిని:** దేశంలో ప్రజలను పట్టి పీడిస్తున్న కుల వివక్ష, పేదరికం నిర్మూలించకుండా వ్యక్తులను, ఉద్యమ సంస్థలను నిర్మూలిస్తే సమస్య పరిష్కారం అవుతుందా అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి జిల్లా ఇన్ చార్జ్ ప్రశ్నించారు. ఈ మేరకు ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఈ సంధర్భంగా లేఖలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వేల సంవత్సరాలుగా దేశ ప్రజలను పట్టి పీడిస్తున్న కుల వ్యవస్థ, పేదరికాన్ని నిర్మూలించడానికి ప్రజాస్వామ్య యుతంగా ఏర్పడుతున్న ప్రభుత్వాలు కుల నిర్మూలనకు, పేదరిక నిర్మూలనకు పాటుపడకుండా మతోన్మాదాన్ని రెచ్చగొడూతూ రాజ్యాంగ మౌళిక సూత్రాలను అపహాస్యం చేస్తూ సాగిస్తున్న పాలన ద్వారా దేశంలో అనేక సమస్యలు స్థిరీకరించబడ్డాయని, వాటి మూలంగా నక్సలైట్ వంటి ఉద్యమ సంస్థలు ఏర్పడ్డాయని, అప్రజాస్వామికంగా రాజ్యాంగ విరుద్దంగా ఆ తరహా సంస్థలు ఏర్పడ్డప్పటికి వాటి భావజాలం నుండి ప్రజల్ని వేరు చేయడానికిశాంతియుతమైన, రాజ్యాంగ భద్దమైన పాలన చేయకుండా వారిని అంతమొందిస్తే సమస్య పరిష్కారం అవుతుందనుకోవడం అవివేకం అవుతుందని, రాజ్యాంగ రూపశిల్పి బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన విధంగా కుల నిర్మూలన చేసి, భూమిని, పరిశ్రమలను జాతీయం చేస్తే సమస్య పరిష్కారం ఆవుతుందని, అంతే గానీ సమస్య లోతుపాతులు అధ్యయనం చేయకుండా వ్యక్తులను, సంస్థలను నిర్మూలిస్తే సమస్య పరిష్కారం కాదని, పనిగట్టుకొని తేదీలను నిర్ణయించుకొని మరీ మావోయిస్ట్ ల ఏరివేతకు చూపిస్తున్న ఉత్సాహం ప్రభుత్వాలు ప్రజా సమస్యల నిర్మూలనకు చూపితే బావుంటుందని ఎద్దేవా చేశారు.

# భద్రాచలంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి సన్నిధిలో కొలువైన శ్రీలక్ష్మీ తాయారమ్మ వారి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలుశుక్రవారం నుంచి ప్రారంభమవుతాయి. ఈ ఉదయం అమ్మవారు ఆదిలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు చేస్తారు. అమ్మవారికి ఈనెల 12వ తేదీ వరకు రోజుకో అలంకరణ చేయనున్నారు.

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు. 12న విజయదశమి సందర్భంగా భద్రాద్రి రామయ్యకు పట్టాభిషేకం, విజయోత్సవం, ఆయుధపూజ, శ్రీరామ్‌లీలా మహోత్సవం నిర్వహించనున్నారు. అక్టోబర్ 17న శబరి స్మృతియాత్ర సైతం నిర్వహించనున్నారు.శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులపాటు రోజుకో అలంకారంలో శ్రీ లక్ష్మీతాయారు అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈరోజు ఆదిలక్ష్మి, 5న సంతానలక్ష్మి, 6న గజలక్ష్మి, 7న ధనలక్ష్మి, 8న ధాన్యలక్ష్మి, 9న విజయలక్ష్మి, 10న ఐశ్వర్యలక్ష్మి, 11న వీరలక్ష్మి, 12న మహాలక్ష్మి అలంకారంలో దర్శనమిస్తారు. ఈ రోజు నుంచి 12వ తేదీ వరకు తిరువీధి సేవలు, సంక్షేప రామాయణహవనం నిర్వహిస్తారు.

కాగా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చిత్రకూట మండపంలో శ్రీరామాయణ మహా పారాయణం గురువారం ప్రారంభమైంది. స్వామి వార్లను ఊరేగింపుగా తీసుకొచ్చి మండపంలో కొలువుదీర్చారు. పారాయణం చేసే స్థానాచార్యులు స్థలశాయి, వేద పండితులకు ఆలయ ఈవో రమాదేవి స్వామివారి శేష వస్త్రాలను అందజేశారు. తొలిరోజు బాలకాండ పారాయణంతో క్రతువు వైభవంగా ప్రారంభమైంది. రెండో రోజైన శుక్రవారం అయోధ్యకాండ పారాయణం చేయనున్నారు.రామాలయంలో గురువారం స్వామి వారి నిత్యకల్యాణ వేడుక నేత్రపర్వంగా సాగింది. తెల్లవారుజామున గర్భగుడిలో స్వామి వారికి సుప్రభాత సేవ, సేవా కాలం, ఆరాధన తదితర పూజలు చేశారు. అనంతరం బేడా మండపంలో కొలువుదీర్చి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచనం చేశారు. స్వామి వారికి కంకణధారణ, యజ్ఞోపవీత ధారణ, అమ్మవారికి కంకణధారణ, యోక్త్రధారణ గావించి నిత్యకల్యాణ ఘట్టాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.

# గంజాయి అక్రమ రవాణ.. విక్రయాలు

- 11 మంది యువకుల అరెస్ట్
- 20 రోజుల నిఘా తో
- 82 మంది వినియోగదారులు
- కల్లూరు ఏసిపి అనిశెట్టి రఘు



**సత్తుపల్లి, నవభూమి, అక్టోబర్ 8 :** గంజాయి రవాణా అమ్మకాల్లో భాగం పంచుకున్న 11 మంది యువకులను మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. సత్తుపల్లి పట్టణ పోలీస్ స్టేషన్లో సీఐ కిరణ్ తో కలిసి కల్లూరు ఏసిపి అనిశెట్టి రఘు విలేకరులకు వెల్లడించిన వివరాలు.... కొనుగోలు చేసిన వీరిలో కొందరు స్వయంగా త్రాగేందుకు ( పిల్చేందుకు ) తీసుకురాగా మరి కొందరు అమ్ముకునేందుకు తీసుకు వచ్చినట్లు తెలిసిందన్నారు. మండల పరిధిలోని కిష్టారం గ్రామానికి చెందిన పాశం వెంకట శివ రామ కృష్ణ , పట్టణ పరిధిలోని ద్వారకాపురి కాలనీకి చెందిన కొమ్ము మనోవర్ధన్, మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన ఆరుమళ్ళ తరుణ్ కుమార్ ఇతను ప్రస్తుతం పట్టణ పరిధిలోని ఎండి హాస్పిటల్ రోడ్ లో నివసిస్తున్నాడు, ఎండి ఆస్పటల్ రోడ్డు కు చెందిన వేల్పుల పుల్లారావు ఒక టీం గా ఏర్పడ్డారన్నారు. వీరు నలుగురు కలిసి

ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరు జిల్లా చింతలపూడి మండలం సీతానగరం గ్రామంలో యూనికాన్ మోటార్ సైకిల్స్ దొంగతనం చేశారన్నారు. దీనితోపాటు మరో మోటార్ సైకిల్ పై ఆంధ్ర, ఒరిస్సా బోర్డర్ లో వున్న ఆవులపాక వెళ్లారన్నారు. అక్కడ భగవాన్ దగ్గరి నుంచి మూడు కిలోల గంజాయి ని కొన్నారన్నారు. దానిలో కొంత భాగం సొంత అవసరాలకు ఉంచుకొని మిగిలిన గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లలో పెట్టి ప్యాకెట్ రూ.500 లకు కిష్టారంకు చెందిన కువ్వారపు దివాకర్ కు అమ్మారన్నారు. అతను స్నేహితులకు అమ్ముతూ తెలిసిన వారిని శివరామ కృష్ణ దగ్గరకు పంపేవాడన్నారు. ఈ క్రమం లో తాళ్ల మడ కు చెందిన నున్నా నవీన్, సత్తుపల్లి పట్టణవాసి వెలిశాల వినయ్ లకు పాశం శివ రామకృష్ణ గంజాయి విక్రయించాడన్నారు.

సుమారు 10 రోజుల క్రితము పాశం వెంకట శివ రామ కృష్ణ అలియాస్ పండు, ఏలూరు జిల్లా జనార్ధన వరం గ్రామానికి చెందిన కొత్తపల్లి రత్నబాబు, కిష్టారం కు చెందిన కువ్వారపు నితిన్ కుమార్, రామాల కార్తీక్, పాలకుర్తి రాజేష్, పట్టణంలోని ద్వారకాపురి కాలనీకి చెందిన కొమ్ము మనోవర్ధన్ అలియాస్ మను, ఒక కారునును అద్దెకు తీసుకొన్నారు. కారు తో పాటు మోటార్ సైకిల్ పై ఆరుగురు కలిసి ఆవులపాక వెళ్లారన్నారు . భగవాన్ దగ్గర నాలుగు కిలోల గంజాయిని కొనుగోలు చేసి సత్తుపల్లి కి వస్తుండగా పోలీసు తనిఖీలు ఎక్కువగా వున్నాయని భావించి భద్రాచలం దగ్గరలో దానిని దాచి పెట్టారన్నారు. అక్టోబర్ ఆరో తేదీ రాత్రి కారు, మోటార్ సైకిల్ పై వెళ్లి దాచిన గంజాయి తీసుకొని వస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు మేడిశెట్టి వారిపాలెం క్రాస్ రోడ్ వద్ద పట్టుకొన్నామన్నారు. సుమారు 82 మందికి గంజాయి అమ్ముతున్నట్లు వారు ఒప్పుకున్నారు. వారిలో 71 మంది పెద్దవారు ఉండగా 11 మంది మైనర్లు వున్నారు.

5 కేజీల 845 గ్రాముల గంజాయి, ఒక షిఫ్ట్ డిజైర్ కారు, రెండు ద్విచక్ర వాహనాలు, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ప్రస్తుత మార్కెట్లో కేజీ గంజాయి రూ.25000 ఉందన్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.1,46,125 రూపాయలు ఉంటుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తయారుచేసిన గంజాయి నిరోధక చట్టం లో భాగంగా ఎవరైనా వ్యక్తులు గంజాయి కొన్నా, అమ్మినా, గంజాయి పీల్చినా పీడీ కేసులను నమోదు చేయబడతాయన్నారు. పోలీసులకు సమాచారం అందించిన వారికి రివార్డు ఇస్తామన్నారు పేర్లు గోప్యంగా ఉంటాయన్నారు. ఈ కేసులో నిందితుల ఆచూకీ తెలుసుకొని వారిని పట్టుకున్న సిబ్బంది ని ప్రశంసించినారు. వీరి పేర్లను రివార్డుకు రికమెండ్ చేస్తానన్నారు.

## అర్హులందరికీ పారదర్శకంగా

# లబ్ధి చేకూరుస్తున్నాం

- రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- 40 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ
- 84 మంది లబ్ధిదారులకు 26 లక్షల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ఖమ్మం/కూసుమంచి,నవభూమి, అక్టోబర్ 08:** ప్రజా ప్రభుత్వంలో అర్హులైన వారందరికీ పారదర్శకంగా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి/షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజలకు మంచి చేసే కార్యక్రమాలను ఇందిరమ్మ రాజ్యంలో మరింత మెరుగ్గా అమలు చేస్తున్నామని అన్నారు. కూసుమంచి మండలంలో 40 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ పథకం క్రింద ఒక్కో జంటకు లక్షా 116 రూపాయల చొప్పున మొత్తం 40 లక్షల 4 వేల 640 రూపాయలను పారదర్శకంగా అందజేశామని మంత్రి తెలిపారు. అదే విధంగా ఆపదలో ఉన్న 84 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద మొత్తం 26 లక్షల 58 వేల 500 రూపాయల చెక్కులను పంపిణీ చేశామని, అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ జి. గణేష్, కూసుమంచి మండల తహసీల్దార్ సురేష్, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





